
# కోడల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియ



- రాజన్న ప్రసాదంగా కోడెలను భావించాలి...
- ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్

బలగం టీవీ , వేములవాడ

గోశాల నుంచి పంపిణీ చేసే కోడెలు, ఆవులు ఇతరత్రా పనులకు వినియోగించుకోకుండా అర్హులకు మాత్రమే అందేలా ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి, వారి ద్వారా లబ్ధిదారులను పారదర్శకంగా గుర్తించి పంపిణీ చేయడం జరిగిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ అన్నారు.సోమవారం వేములవాడ పట్టణంలో తిప్పాపూర్ గోశాల నందు రెండో విడత కోడెల పంపిణీ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ హాజరై గోవులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో భక్తులు ప్రత్యేక అనుబంధంతో ఎక్కడెక్కడ నుంచో వేములవాడకు వచ్చి తమ ఆకాంక్షలు తీరాలని రాజన్నకు కోడె కడతారు అని అన్నారు.

ప్రతి నిత్యం భక్తుల కోలాహలంతో స్వామి,అమ్మ వార్ల దర్శనం తో పాటు కోడె మొక్కులు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది అని అన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా కోడె మొక్కులు చెల్లించే ఆచారం వేములవాడ రాజన్న అలయంలో ఉంది అని అన్నారు.అర్హులైన పేద రైతులకు రెండో విడిత పంపిణీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చోరువతో అర్హులైన పేద రైతులకు కోడెలను అందిస్తున్నామని,గతంలో నేను దేవస్థాన ఛైర్మెన్ గా ఉన్నా సమయంలో కూడా కోడెలను పంపిణీ చేశామని,గత మూడు నెలల క్రితం సుమారు 1600 పై చిలుకు కోడెలను పంపిణీ చేశామని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు అని,రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేశామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రాజన్న ఆలయానికి గత బడ్జెట్ లో 50 కోట్లు కేటాయించింది అని అన్నారు.అర్హులైన రైతులకు ఉచితంగా కోడల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది అని అన్నారు.

# కబ్జాకు పాల్పడిన వారి పై చర్యలు తీసుకోండి.

- అదనపు కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన మల్లారెడ్డిపేట గ్రామ ప్రజలు..

బలగం టీవీ, సిరిసిల్ల

గ్రామానికి చెందిన భూమిని ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి కబ్జా చేసిన వారిపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అట్టి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ కి మల్లారెడ్డిపేట గ్రామ వాసులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన ప్రభుత్వ భూమి సుమారు ఎకరం పైగా భూమి కలదు అని,ఇట్టి భూమిలో మా తాతలు ముత్తాతల కాలం నుండి పండుగలు, పర్వదినాలకు ఉత్సవాలు , అలాగే గ్రామంలో నిర్వహించే సంతలు నిర్వహించడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఇట్టి భూమిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దాన్యం కేంద్రం ఏర్పాటు చేశామని, ఇట్టి భూమి పూర్తిగా గ్రామానికి చెందినటువంటిది అని అన్నారు. ఇట్టి భూమిపై ఎవరికి ఏవిధమైన హక్కులేదని మా పూర్వీకుల ద్వారా కూడా తెలిసినదని అన్నారు.ఇట్టి భూమి గ్రామ నడిబొడ్డున ఉండడం వలన దీనిని కబ్జాచేయాలనే దురుద్దేశ్యంతో ఓ ఇద్దరు ప్రైవేటు వ్యక్తులు ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి అందులో ప్లాటింగ్ చేసినారు అని,ఈ



విషయంలో గ్రామస్థాయి అధికారులు కొందరు, ప్రజాప్రతినిధులు కొందరు తమ వాటాలు తీసుకొని కిమ్మనకుండా ఉన్నారని ఆరోపించారు. భూమి కబ్జాకు గురి కావడం వల్ల, గ్రామ ఆస్తి అయిన విలువైన భూమి అన్యాక్రాంతం అయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు.ఇట్టి భూమి కబ్జా చేసిన వారిపై ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చర్యలు

# సారంపల్లి గౌడ సంఘం నూతన పాలకవర్గం నియామకం

బలగం టీవీ ,తంగళ్లపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలోని సారంపల్లి గ్రామ గీత కార్మికుల సంక్షేమ సంఘం గౌడ సంఘం అధ్యక్షుడిగా గుగ్గిళ్ల నర్సయ్య గౌడ్ నియామకం అయ్యారు.ఉపాధ్యక్షులుగా కోల నాగరాజు,కార్యవర్గ సభ్యులుగా గుగ్గిళ్ళ ఆంజనేయులు,కోలా పరశు రాములు,అంబటి రాములు,గుగ్గిళ్ళ మల్లేశం, గుగ్గిళ్ళ శేఖర్,కోలా తిరుపతి,గడ్డమీది సత్తయ్య లు ఎన్నికయ్యారు.నూతన పాలకవర్గనికి శుభాకాంక్షలు తెలిపిన గౌడ సంఘం నాయకులు,పలువురు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో కోలా గంగారాం, గుగ్గిళ్ళ రాములు,గుగ్గిళ్ళ శ్రీనివాస్,ఎల్లయ్య,భూమేష్,రాజయ్య,బలుసాని దేవరాజు,బుర్ర శ్రీనివాస్,కోలా దేవయ్య ,గుగ్గిళ్ళ సాయిరాం, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గౌడ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అధ్యక్షులు గుగ్గిళ్ల నర్సయ్య గౌడ్ తెలిపారు.



# పిలక-గిలకగా బ్రహ్మానందం, సప్తగిరి

బలగం టీవీ ,తంగళ్లపల్లి

టాలీవుడ్ యాక్టర్ మంచు విష్ణు టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం కన్నప్ప. బాలీవుడ్ డైరెక్టర్ ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. గ్లోబల్ స్టార్ ప్రభాస్, మోహన్‌బాబు, మోహన్ లాల్, నయనతార, మధుబాల, శరత్‌కుమార్, శివరాజ్‌కుమార్, ఐశ్వర్య కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇక కన్నప్పలో కీలక పాత్రధారులుగా న్ను తిన్నడు, ముండడు, చండుడు, మారెమ్మ పాత్రలకు సంబంధించిన పోస్టర్లను కూడా విడుదల చేశారు. ఈ స్టిల్స్ ఇప్పటికే ఆన్‌లైన్‌లో హల్ చల్ చేస్తున్నాయి.

తాజాగా ఈ మూవీ నుంచి బ్రహ్మానందం, సప్తగిరి లుక్ షేర్ చేశారు. ఇందులో పిలక–గిలక పాత్రల్లో కనిపించబోత ున్నట్టు తెలియజేశారు. కన్నప్పలో ఈ ఇద్దరు కామెడీతో నవ్వించబోతున్నారని తాజా లుక్ చెబుతోంది. చేపకు ఈత, పులికి వేట, కోకిలకు పాట నేర్పిన గ్గురువులు, అడవికే పాఠాలు చెప్పడానికి వస్తే.. అంటూ ఇచ్చిన క్యాప్షన్ ఆసక్తిని పెంచుతోంది.ఈ చిత్రానికి మెలోడీ బ్రహ్మ మణిశర్మ, స్టీఫెన్ దేవసి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.




ఈ మూవీని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, ఏవీఏ ఇంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ మూవీకి పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయిమాధవ్, తోట ప్రసాద్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. మంచు విష్ణు తొలిసారి పాన్ ఇండియా మార్కెట్‌పై ఫోకస్ పెట్టడంతో సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

# 4న రాబోతున్న "బహిర్భూమి"



బలగం టీవీ , హైదరాబాద్

నోయల్ , రిషిత నెల్లూరు హిరో హిరోయిన్లుగా నటిస్తున్న సినిమా "బహిర్భూమి". ఈ చిత్రాన్ని మహాకాళి ప్రొడక్షన్ బ్యానర్ పై మచ్చ వేణుమాధవ్ నిర్మిస్తున్నారు. రాంప్రసాద్ కొండూరు దర్శకత్వం వహిస్తున్నారు. బహిర్భూమి సినిమా అక్టోబర్ 4న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. తాజాగా ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత మచ్చ వేణు మాధవ్ మాట్లాడుతూ "ఈ రోజు మా "బహిర్భూమి" చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉంది. మా సినిమాకు సెట్ బాయ్ నుంచి హీరో వరకు ప్రతి ఒక్కరూ సపోర్ట్ చేశారు. ఇలాంటి మంచి మూవీ నిర్మించినందుకు ఆనందంగా ఉంది. అక్టోబర్ 4న "బహిర్భూమి" సినిమా రిలీజ్ చేస్తున్నాం. మరికొద్ది రోజుల్లో ఇతర భాషల్లోనూ మా సినిమాను రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. రేపు సాయంత్రం న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ బిల్ బోర్డ్ పై మా మూవీ ట్రైలర్ డిస్ ప్లే చేస్తాం. హాష్ ట్యాగ్ "బహిర్భూమి" అని సోషల్ మీడియా పోస్టులు చేసిన వారిలో ముగ్గురిని ఎంపిక చేసి ఒక్కొక్కరికి 5 వేల రూపాయల బహుమతి అందిస్తాం. థియేటర్ లో మా "బహిర్భూమి" సినిమా చూస్తారని కోరుకుంటున్నా" అన్నారు.

## శ్రీలంక ఎయిర్‌లైన్స్‌ను ప్రైవేటీకరించం

- అధ్యక్షుడు దిసనాయకె

బలగం టీవీ , కొలంబో

నగదు సంక్షోభాన్ని తీవ్రంగా ఎదుర్కొంటున్న శ్రీలంక ఎయిర్‌లైన్స్‌ను విక్రయించాలని లేదా దాన్నుండి పెట్టుబడులను ఉపసంహరించాలని గత ప్రభుత్వం చేపట్టిన ప్రణాళికలను నూతన అధ్యక్షుడు దిసనాయకె నేతృత్వంలోని నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్‌పిపి) ప్రభుత్వం రద్దు చేయనుంది. పర్యాటకాభివృద్ధికి గల ప్రాధాన్యతను దృష్టిలో వుంచుకుని దేశ విమానయాన సంస్థను ప్రభుత్వంలోనే కొనసాగించాలని భావిస్తున్నట్లు ఎన్‌పిపి ఆర్థిక మండలి చైర్మన్ అనీల్ జయంత తెలిపారు. విమానయాన సంస్థను విక్రయించేది లేదని లేదా పెట్టుబడులు ఉపసంహరిం చేది లేదని స్పష్టం చేశారు. దానికి బదులుగా ఆ సంస్థ నిర్వహణను మెరుగుపరిచే కొత్త నమూనాను పరిశీలించనున్నట్లు చెప్పారు. తొలుత ప్రభుత్వ రంగంలో వున్న ఈ సంస్థ నుండి 51శాతం పెట్టుబడులను విక్రయించాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. ప్రైవేటు పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు గానూ ఈ వైమానిక సంస్థకు గల 51 కోట్ల డాలర్ల రుణాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని గత కేబినెట్ నిర్ణయించింది.

అమ్మ వెళ్ళొస్తా..

# అంతులోనే అనంత లోకాలకు ...

- స్కూల్ బస్ కిందపడి చిన్నారి మృతి...
- టైర్ కింద పడడంతో పగిలిన తల..
- నర్సరీ చదువుతున్న మనోజ్ఞ

బలగం టీవీ , సిరిసిల్ల :

అమ్మ వెళ్లొస్తా, చిరునవ్వులతో తల్లికి బై, బై చెప్పి బ్యాగుతో బడికి వెళ్లిన ఓ చిన్నారి మృత్యువు ఒడిలోకి చేరిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది.స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం మూలంగా ఓ చిన్నారి అనంత లోకాలకు వెళ్ళింది. స్థాని కులు తెలిపిన వారు ప్రకారం ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామానికి చెందిన రాజు, వెంకటలక్ష్మి దంపతులకు గత కొన్ని సంవత్సరాలుగా పిల్లలు లేకపోవడంతో మనోజ్ఞ(5) చిన్నారిని పెంచుకుం టున్నారు.రాజు ఉపాధి నిమిత్తం సౌదీ అరేబియాకు వెళ్లగా, తల్లి వెంకట లక్ష్మి కుమార్తెను ముస్తాబాద్ మండల కేంద్రంలోని మహర్షి స్కూల్లో ఎల్కేజీ చదివిస్తూ, జీవిస్తుంది.ఈ క్రమంలో ఎప్పటి లాగనే సోమవారం స్కూల్ వెళ్లిన మనోజ్ఞ స్కూల్ బస్సులో స్కూల్ వెళ్లి, క్లాస్ రూమ్ కి వెళుతున్న క్రమంలో బస్ డ్రైవర్ రివర్స్ చేస్తున్న క్రమంలో డ్రైవర్ నిర్లక్ష్యం మూలంగా మనోజ్ఞ బస్సు కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది.

విద్యాశాఖ ప్రమాణాల ప్రకారం ప్రతి స్కూల్ బస్‌కు డ్రైవర్ తో పాటు ఓ క్లీనర్ ని పాఠశాల యాజమాన్యం కచ్చితంగా ఏర్పాటు చేసుకోవాల్సి కానీ,మహర్షి స్కూల్ బస్సులకి క్లినర్ లు లేకపోవడం,చిన్నారి మనోజ్ఞ యాక్సిడెంట్ విషయంలో డ్రైవర్ నిర్లక్ష్యంతో పాటు మహర్షి పబ్లిక్ స్కూల్ యాజమాన్యం తప్పిదం స్పష్టంగా కనిపిస్తుం దని ఆరోపించారు. మనోజ్ఞ పుట్టినప్పుడే తల్లి మరణిం చడంతో ఆ పాపని సల్కం భూమయ్య దంపతులు పిల్లలు లేకపోవడంతో దత్తత తెచ్చుకొని పెంచుకుంటున్నారని, అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న మనోజ్ఞ కళ్ళముందే విగతజీవిగా మారడంతో ఆ తల్లి రోధించిన తీరు రోధించిన తీరు పలువురుని కన్నీటి పర్యాంతానికి గురి చేసింది. మనోజ్ఞ మృతి చెందిన విషయం తెలుసుకున్న విద్యార్థి



సంఘాల నాయకులు మహర్షి పబ్లిక్ స్కూల్ కి చేరుకొని చిన్నారి కుటుంబానికి జరిగిన అన్యాయంపై నిరసనకు దిగారు. అప్పటివరకు ప్రశాంతంగా ఉన్న మహర్షి పబ్లిక్ స్కూల్ ఆవరణలో పరిస్థితిలు ఉద్రిక్తంగా మారడంతో. సంఘటన స్థలానికి ఏఎస్పీ చంద్రయ్య,డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్డీవో రమేష్ డీఈవో రమేష్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని నిరసన తెలుపుతున్న విద్యార్థి నాయ కులతో బాధత కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన బస్ డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలలో ప్రైవేటు పాఠశాలలపై డీఈవో నియంత్రణ లేకపోవడం శోచనీయమని% నామమాత్రపు పర్యవేక్షణలతో ప్రైవేట్ యాజమాన్యాలకు అనుకూలంగా జిల్లా విద్యాధికారులు ప్రవర్తిస్తున్నారని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిం చారు. స్కూల్ బస్సు యొక్క ఫిట్నెస్ పరీక్షలు లేకుండానే స్కూల్ బస్సులు రోడ్లపై తిరుగుతున్నాయని,విద్యార్థి నాయకుల ఆందోళనలతో అప్రమత్తమైన డీఈవో రమేష్ కుమార్ మహర్షి పబ్లిక్ స్కూల్ ని సీజ్ చేస్తున్నట్టు ప్రకటించారు. మహర్షి పబ్లిక్ స్కూల్ కి సంబంధించిన స్కూల్ బస్సులను సహితం ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సీజ్ చేసినట్టు తెలిపారు.

# దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల మండప శంకుస్థాపన



బలగం టీవీ , తంగళ్ళపల్లి

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని 4 వ వార్డులో ప్రతి సంవత్సరం మాదిరిగానే డిఎక్స్ యూత్ సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించే దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత మండప శంకుస్థాపన కార్యక్రమం సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మెన్ఎగుమామిడి వెంకట రమణారెడ్డి నవ్య దంపతులు, సభ్యుల ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాలగం ప్రవీణ్,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ నేరెళ్ల నర్సింగం గౌడ్,మాజీ ఎంపీపీ పడిగేల మానస రాజు,కురుమ సంఘం మండల అధ్యక్షుడు ఏగుర్ల కరుణాకర్, డిఎక్స్ యూత్ సంఘ సభ్యులు శేఖర్,చందు, ప్రశాంత్,శ్రీకాంత్,మహేష్, దిలిప్,గణేష్ ,వేణు,చరణ్ ,మహిళలు పాల్గొన్నారు.

# గేమ్‌ఛేంజర్ సాంగ్ విడుదల

బలగం టీవీ , హైదరాబాద్

రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం గేమ్‌ఛేంజర్ . స్టార్ డైరెక్టర్ శంకర్ ( దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు సుందరి అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ మూవీ నుంచి ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సెకండ్ సింగిల్ రా మచ్చా మచ్చా ప్రోమో నెట్టింట వైరల్ అవుతుండగా.. తాజాగా లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు మేకర్స్.రాంచరణ్ స్టైలిష్ డ్యాన్స్‌తో అభిమానులకు అదిరిపోయే ట్రీట్ ఇవ్వబోతున్నట్టు విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి. ఎస్ థమన్ చెప్పినట్టుగా ఈ సాంగ్‌తో రాంచరణ్ అభిమానులను థ్రిల్ చేయడం పక్కా అని తెలిసిపోతుంది.

గేమ్ ఛేంజర్ నుంచి ఇప్పటికే విడుదల చేసిన జరగండి జరగండి సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రాన్ని 2024 డిసెంబర్ 20న విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సందడి చేయనున్న గేమ్ ఛేంజర్‌లో నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్




ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రంలో కథానుగుణంగా రాంచరణ్ తండ్రీ కొడుకులుగా కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్.ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. గేమ్ ఛేంజర్‌కు పాపులర్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తున్నారు. ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# మిథున్ చక్రవర్తికి దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారం



బలగం టీవీ , హైదరాబాద్

ఈ ఏడాది దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారానికి బాలీవుడ్ లెజండరీ నటుడు, బీజేపీ నేత మిథున్ చక్రవర్తి ఎంపికయ్యారు. ఈ విషయాన్ని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తాజాగా ప్రకటించింది. అక్టోబర్ 8న జరగనున్న 70వ నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ వేడుకలో ఈ ప్రతిష్టాత్మక అవార్డును ఆయన అందుకోనున్నారు. ఈ విషయాన్ని యూనియన్ మినిస్టర్?అశ్విని వైష్ణవ్ ట్వీట్? ద్వారా తెలిపారు.

"దాదా సాహెభ్ ఫాల్కే సెలక్షన్ జ్యూరి ఈ అవార్డును లెజండరీ యాక్టర్? మిథన్ చక్రవర్తికి అందించాలని నిర్ణయించుకుంది. ఇండియన్ సినిమాకు ఆయన అందించిన సేవలకుగానూ ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందించనుంది. 70వ నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్? ప్రదానోత్సవ కార్యక్రమంలో మిథున్ ఈ అవార్డును అందుకోనున్నారు." అని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్? ట్వీట్ చేశారు.

మిథున్ చక్రవర్తి ఈ పేరు చెబితే చాలా మంది టక్కున గుర్తు పట్టకపోవచ్చు కానీ, ఐ యామ్? ఏ డిస్కో డ్యాన్సర్? సాంగ్ అనగానే సినీ ప్రియులంతా దాదాపుగా గుర్తు పట్టేస్తారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన 74 ఏళ్ల మిథున్ గత కొన్ని దశాబ్దాలుగా ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో రాణిస్తున్నారు. 1982లో వచ్చిన డిస్కో డ్యాన్సర్‌తో ఆయన మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. బెంగాలీ, హిందీ, ఒడిశా, భోజ్‌పురి, తమిళ్, కన్నడ, పంజాబీలో దాదాపు 350కు పైగా సినిమాల్లో నటించారు. ఈయన కెరీర్?లో భారీ బ్లాక్? బస్టర్లతో పాటు ఫ్లాపులు బానే ఉన్నాయి. ఈయన నటించిన దాదాపు 180 సినిమాలు బాక్సాఫీస్ దగ్గర సరిగ్గా ఆడలేదట. ఇందులో 133 ఫ్లాపులు, 47 డిజాస్టర్లు ఉన్నాయట

# కూల్చివేతలే ఇందిరమ్మ రాజ్యమా..?

(మొదటి పేజీ తరువాయి)

చెప్పుంటే ఒక్కరంటే ఒక్కరు కాంగ్రెస్‌కు ఓటు వేస్తుండెనా..? ఒక్కసారి ఆలోచన చేయాలని ముఖ్యమంత్రిని అడుగుతున్నా. ముఖ్యమంత్రి మూడునాలుగు రోజులుగా మీడియాకు మొఖం చాటేశాడు. లేకపోతే మీడియాతో చీట్‌చాట్‌లు చేసేవాడు. ఇప్పుడు చేస్తలేడు. ఎందుకు? భయం. అవతల ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకుంటున్నది. అధికారులను ముంగట పెడుతున్నరు. అమెరికా వెళ్లి బోగస్ కంపెనీలు తెచ్చిండు వాళ్ల అన్నగాడు. వెయ్యికోట్ల పెట్టుబడి పెట్టే మొగాడు ఎప్పుడైండు.. అన్నిపైసలు యాడికేలి వచ్చినయ్.. రేవంత్ పంపి అక్కడికేలి తెప్పిస్తున్నడా? అని సోషల్ మీడియాలో రాంగనే ఏం చేయాలి.. జయేశ్ రంజన్ రావాలి. రామకృష్ణరావు వచ్చి సంజాయిషీ ఇవ్వాలి. ఇవాళ హైదరాబాద్ మూసీలో ఈ రకంగా దుర్మార్గం ఎలా చేస్తరంటే.. ఓ దాన కిశోర్, ఓ రంగనాథ్ రావాలి. ఎందుకు నీ మంత్రులు ముందటికి రావడం లేదు’ అంటూ ప్రశ్నించారు.

‘మంత్రులు వచ్చి మూసీ గొప్పదనం ఎందుకు చెప్పడం లేదు. మూసీ ఎంత జనరంజక ప్రాజెక్టు.. అద్భుతమైన ప్రాజెక్టో.. రాష్ట్రం ఎంత మురిసిపోతదరి.. ఎన్ని అద్భుతాలు జరుగతయో ఎందుకు చెప్పడం లేదు. చేతకావడం లేదా? లేక సరుకులేదా? వాస్తవాలు చెప్పేధైర్యం లేక.. అధికారుల వెనుక దాక్కుంటే కుదరదు ముఖ్యమంత్రి. అసలు మేనిఫెస్టో చెప్పు. నీ గ్యారంటీ కార్డుల సంగతి చెప్పు. వందరోజుల్లో అమలు చేస్తామని చెప్పి.. 300రోజులకు కూడా.. ఏం చేయని నీ అశక్తతను చెప్పు. మరి ఎందుకు ఎవడి కోసం ఈ కూల్చివేతలు.. ఎవడి కోసం రూ.1.50లక్షల కోట్లు చెప్పాలి. ఇవాళ ఒక్కొక్క బాధితుడు చెబుతుంటే.. ఏడుస్తుంటే.. చిన్న పిల్లలు ప్లకార్డులు పట్టుకొని బడి బంద్ చేసి రోడ్లెక్కితే ఓ మంత్రి అంటున్నడు. రూ.5వేల కోసమట సోషల్ మీడియాలో మాట్లాడుతున్నారటా.. అందరూ కాంగ్రెసోళ్ల లెక్క ఉండరు. రూ.50కోట్లకు పీసీసీ ప్రెసిడెంట్ అమ్ముకోవడం.. రూ.500కోట్లకు ముఖ్యమంత్రి పదవి అమ్ముకోవడం.. మంత్రులు పర్సంటేజీలు పంచుకొని ఒకరినొకరు కాపాడుకునే ప్రయత్నం చేయడం.. మీ కాంగ్రెస్ మాదిరిగా దిక్కుమాలిన అలవాట్లు తెలంగాణ బిడ్డలకు అస్సలు ఉండవు’ అన్నారు.

‘ఆత్మగౌరవంపై కొడితే.. ఆత్మగౌరవం విషయానికి వస్తే మంత్రి శ్రీధర్‌బాబు.. తెలంగాణ ప్రజలు తిరగబడితే గ్రామాల్లో తిరగలేని పరిస్థితి వస్తుంది. మీరంటే గౌరవం ఉన్నది. చదువుకున్న వ్యక్తి.. సంస్కారవంతంగా మాట్లాడుతారనే గౌరవం ఉండేది. కానీ, మీ మాటలతో పోతున్నది. మొన్న ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్లాడుతున్నదరు అని అతితెలివి. నిన్ననేమో రూ.5వేల కోసం సోషల్ మీడియాలో ముఖ్యమంత్రిని బూతులు తిడుతున్నరని మాట్లాడతావా? నువ్వుపోయి వాళ్ల ఇంటిపై పడి ఇండ్లు కూలగొడుతామంటే దేవుడచ్చిండని మొక్కుతరా? ఇవాళ అందరూ ఏడుస్తున్నరు. బీపీలు పెరిగి.. షుగర్లు పెరిగి.. ఈఎంఐలు ఎలా కట్టాలి.. మరి మా పరిస్థితి ఏంది? కష్టపడి కట్టుకున్న ఇల్లు కూలగొడుతున్నరని ఆరోగ్యాలు దెబ్బతింటున్నయ్. పొరపాటున కాంగ్రెసోళ్లు అటువైపుగా వెళ్లకండి ముందే చెబుతున్న. దానికి మా బాధ్యత కాదు. ప్రజలు విపరీతమైన కోపంలో ఉన్నారు’ అంటూ హెచ్చరించారు.

‘కాకపోతే ఒకటిమాత్రం పక్కా. ఇవాళ వేలాది కుటుంబాలను రోడ్డునపడేసి.. లక్షలాది నిరాశ్రయులను చేసి.. పేద, మధ్యతరగతి ప్రజలు అన్ని అనుమతులు తీసుకొని కట్టుకున్న బిల్డింగ్‌లను కూలగొడుతానంటే మాత్రం బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. ఖచ్చితంగా వారికి అండగా నిలబడుతాం. మా నాయకులు వారికి మాట ఇచ్చివచ్చారు. మా ఎమ్మెల్యే సుధీర్ చైతన్యపురిలో చెప్పడం నేను చూశా. బుల్డోజర్ అంటూ వస్తే దానికి అడ్డంగా నేనే నిలబడతా అని చెప్పిండు. తప్పకుండా మేం అందరం చెబుతున్నాం. బుల్డోజర్‌లు వస్తే వాటికి అడ్డుగా బీఆర్ఎస్ పార్టీ నేతలం అందరం నాతో సహా నిల్చుంటాం. అడ్డుకుంటాం అని చెబుతున్నది. రైతు రుణమాఫీ పూర్తి చేయ్. ఆరు గ్యారంటీలు అమలు చేసి.. అందరి ఖాతాల్లో డబ్బులు వేయ్. ఆ తర్వాత రూ.1.50లక్ష కోట్లు నీ అయ్య జాగీరా? నీ ఇష్టం వచ్చినట్లు ఖర్చుపెడతా అనడానికి.. ప్రజల సొమ్ము అది. నువ్వు ఉంటప్ పోతవు రేపు. రూ.1.50లక్షల కోట్లు నీ విలాసాలకు.. కాస్మోటిక్ హంగులకు వెచ్చిస్తావా? పేదప్రజలు చస్తుంటే.. గూడుచెదిరి ఏడుస్తుంటే.. నా ఇష్టం వచ్చిన ప్రాజెక్టు చేస్తానంటే.. ఎవడి కోసం చేస్తావ్.. ఎట్లా చేస్తవ్.. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా? అందుకే ప్రజాకోర్టులోనూ ఎండగడుతాం. అవసరమైతే సుప్రీంకోర్టు వరకు వెళ్తాం’ అన్నారు.

‘నేను మున్సిపల్ మినిస్టర్‌గా పని చేసినకాబట్టి అడుగుతున్న. మూసీలో గతంలో ఎవరి ఇబ్బంది పెట్టకుండా మాపాటికి మేం సుందరీకరణ చేశాం. సుందరీకరణ పేదల కడుపుకొట్టకుండా చేయొచ్చు. నాగోల్ దగ్గర ఐదుకిలోమీటర్ల పరిధిలో చేశాం. ఒకటి కాదు 15 బ్రిడ్జిలు మూసీపై మంజూరు చేశాం. కొన్ని ఇంకా నిర్మాణాల్లో ఉన్నాయి. పేద ప్రజల కోసం ఆ నాడు చేస్తూ పోయాం. వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేశాం. ఇదేదో ప్రపంచంలో ఎవరూ చేయంది చేస్తాను అన్నట్టు ముఖ్యమంత్రి ఫోజులు కొడుతున్నడో వారికి చెప్పేది ఒక్కటే. చేయాలనుకున్నది.. ఏం చేయాలనుకుంటున్నారో చెప్పండి. ఎస్‌టీపీలు మేమే పూర్తి చేశాం. రూ.545కోట్లతో బ్రిడ్జిలు మంజూరు చేశాం. మరి దేనికి రూ.1.50లక్షల కోట్లు ఖర్చు పెడుతున్నవ్. ముఖ్యమంత్రి మాటలు అర్థం కావడం లేదు. నిన్నగాక మొన్న కొందరి ఇండ్లలో నుంచి వచ్చే మురికినీరు చెరువుల్లోకి వెళ్లుతుంటే.. దాన్ని నేను అడ్డుకోకపోతే ముఖ్యమంత్రి ఎట్ల అయితా? దాన్ని అడ్డుకోక పోతే సీఎం ఎట్ల అయిత ? నా డ్యూటీ చేయకపోతే ఎట్లా? ఈ రోజు ముఖ్యమంత్రి ఇంట్లో నుంచి వచ్చే, జూబ్లీహిల్స్ నుంచి వచ్చే మురికి నీరు ఎక్కడకు పోతుందో ఆయనకు ఎరికేనా? మరి మురికి నీరు గ్రౌండ్‌లోకి, పక్కనే ఉన్న కుంటల్లోకి పోతున్నదంటే ఎస్‌టీపీలు కట్టిందెందుకు? సీఎంకు అవగాహన లేదు. సబ్జెక్ట్ తెలియదు. ఇండివిజువల్ ఇండ్లకు ఎస్‌టీపీలకు ఉండవు కదా? గేట్ కమ్యూనిటీలకు, అపార్ట్‌మెంట్లకు ఉంటయ్. నాలాలపై ప్రభుత్వం నిర్మించనకాడ ఉంటయ్’ అని తెలిపారు.

‘ఆయనకు తెలియక మాట్లాడుతున్నడు.. దానికి ఆహా.. ఓహో గొప్ప విషయాలు చెబుతున్నడని మీడియా అనవసర ప్రచారం కల్పిస్తున్నది. ఎస్‌టీపీలు లేవని ఇండ్లు కూలగొడుతా అంటే.. హైదరాబాద్‌లో ఒక్క ఇళ్లు కూడా మిగలదు. సీఎం ఇంట్లో ఎస్‌టీపీ ఉన్నదా? చూపిస్తారా? హరీశ్‌రావు ఒక ఆరోపణ చేశారు. సీఎం రేవంత్ ఇళ్లు కొడంగల్‌లో సీఎం రేవంత్ ఇళ్లు ఓ కుంటలో ఉన్నదని అన్నారు. మరి నీ ఇళ్లు కూలగొడుతావా? రెడ్డికుంట అది. సర్వే నంబర్ 1138. మీ బ్రదర్ తిరుపతిరెడ్డిది ఎఫ్‌టీఎల్‌లో ఉన్నది. కూలగొడుతవా? మెమోలో ఉన్నది. ఉస్మాన్ సాగర్, హిమాయత్‌నగర్ వద్ద 500మీటర్ల లోపు నిర్మాణాలు ఉండవద్దని ఉన్నది. మీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నరు. పెద్దవారికి నోటీసులు ఇస్తరు.. వాళ్లను కంటికి రెప్పలా కాపాడుతవ్.. పేదలను ఇష్టం వచ్చినట్లు కొడుతమ్ అంటే ఎట్లా ఉరుకుంటరనుకున్నవ్.. సీఎంకు నిజాయితీ ఉంటే మీ అన్న ఇల్లు మొదట కూల్చాలి. ఎఫ్‌టీఎల్, బఫర్‌లో ఉన్న వారి ఇండ్లన్నీ కూలగొట్టు. నీ ఇల్లు కొడంగల్‌లోనిది కూలగొట్టు. ఆ తర్వాత మీ మంత్రులు, ఎమ్మెల్యేల నివాసాల కూల్చాలి. రెవెన్యూ మినిస్టర్ ఇల్లు, వాళ్ల తమ్ముడిది ఉన్నది. ఎమ్మెల్యే వివేక్, కేవీపీ రామచంద్రరావు, మధుయాష్కీ గౌడ్.. ఇంకా చాలామంది ఉన్నారు’ అన్నారు.

‘పేదల ఇండ్లమీదకు వచ్చే ముందు వారి ఇండ్లు కూలగొట్టి చిత్తశుద్ధి రుజువు చేసుకొని.. పేదల ఇండ్ల మీదకురా. మేం నిర్మాణం పని చేశాం. నువ్వేమో విధ్వంసం చేస్తున్నవ్. మేం అందరూ మావాళ్లేనని పని చేసుకుంటూ వెళ్లాం. ఈయనేమో అసలు గ్యారంటీలు అమలు ఎక్కడ అడుగుతరేమోనని విధ్వంసం చేస్తున్నరు. చెప్పాలంటే ఇంకా చాలానే ఉన్నయ్. సీఎంని ఒక్కటే అడుగుతున్న. అసెంబ్లీలో అడిగినా సమాధానం చెప్పలేదు. అసలు మూసీ ప్రాజెక్టు డీపీఆర్ తయారు కాలేదు. అధికారికి ఒక్కరికీ ఏం తెలియదు. అసెంబ్లీలో డిప్యూటీ సీఎం డైలాగ్ ఏదో కొట్టిండు.. కేంద్ర ప్రభుత్వాన్ని మూసీ బ్యూటిఫికేషన్ కోసం అడిగాం.. సహకరించలేదు. రూపాయి ఇవ్వలేదన్నారు. అదేంటీ నాకు పంపి.. డీపీఆర్ అంటే.. వెంటనే నాలుక కరుచుకొని ఇంకా డీపీఆర్ తయారు కాలేదని చెప్పాడు. డీపీఆర్ తయారు కాకుండానే కూల్చివేతలు ఎందుకు జరుపుతున్నవ్ ముఖ్యమంత్రి ? ఎందుకు మార్కింగ్ ఇస్తున్నవ్? నువ్వు రెడ్‌లైన్లు పెట్టుడు కాదు.. నీకే మేమే డెడ్‌లైన్ పెడ్తం. ఎట్టి పరిస్థితుల్లో మూసీ నిర్వాసితులను ముట్టుకుంటే మేం వారి తరపున గట్టిగా కదం తొక్కుతం. ప్రజాకోర్టుతో పాటు అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్తాం’ అని స్పష్టం చేశారు.

# ఢిల్లికి రేవంత్..

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి ఢిల్లీకి చేరుకున్నారు. సోమవారం రాత్రి 8.30 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ఆయన ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు. ఇటీవల జమ్ముకశ్మీర్ ఎన్నికల ప్రచారంలో అస్వస్థతకు గురైన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను మంగళవారం పరామర్శించనున్నారు. ఆ తర్వాత ఢిల్లీలోని ఏఐసీసీ ముఖ్యనేతలతో సమావేశం కానున్నారు. అలాగే రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై కాంగ్రెస్ అధిష్టానం పెద్దలతో చర్చించనున్నారు. మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల భర్తీపై మాట్లాడనున్నారు. పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీలో టీపీసీసీ కార్యవర్గం పైనా చర్చించనున్నారు.

# హైడ్రా తీరుపై హైకోర్టు ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

ఆస్తుల రక్షణ పేరుతో అమాయకులను ఇబ్బందులకు గురిచేస్తారా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం కూల్చివేతలు హైకోర్టు తీర్పునకు వ్యతిరేకమని తెలియదా అంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు న్యాయమూర్తి ప్రశ్నించారు. అమీన్‌పూర్‌పైనే మాట్లాడాలని, కావూరిహిల్స్ గురించి అడగలేదంటూ కోర్టు అడిగిన ప్రశ్నలకే సమాధానం ఇవ్వాలని.. జంప్ చేయొద్దని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో విజ్ఞప్తి మేరకు చర్యలు తీసుకున్నామన్నా రంగనాథ్ వివరణపై అసహనం వ్యక్తం చేశారు. ఎమ్మార్వో అడిగితే గుడ్డిగా చర్యలు తీసుకుంటారా అని ప్రశ్నించారు. ఎమ్మార్వో అడిగితే చార్మినార్, హైకోర్టును కూడా కూల్చేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రాకు ఇదే విధంగా ముందుకు వెళ్తే స్టే ఇవ్వాల్సి వస్తుందన్నారు. కూల్చివేతలు తప్ప వేరే పాలసి లేదని, ఇది ప్రజల అభిప్రాయమన్నారు. ఈ సందర్భంగా కోర్టులను ఎంతో గౌరవిస్తున్నామని న్యాయమూర్తికి రంగనాథ్ తెలిపారు. మూసీపై కూడా 20 లంచ్‌మోషన్ పిటిషన్లు దాఖలయ్యాయని న్యాయమూర్తి వెల్లడించారు.

ప్రభుత్వ వ్యవస్థల మధ్య సమన్వయం లేదని చెప్పారు. ఇది అరుదైన కేసుగా భావించే అధికారులను విచారణకు పిలిచామన్నారు. అక్రమ నిర్మాణాలు అనిపిస్తే సీజ్ చేయవచ్చు కదా అన్నారు. హైడ్రా ఏర్పాటు అభినందనీయమేనని, పనితీరే అభ్యంతరకమన్నారు. అమీన్‌పూర్ ఎమ్మార్వో, హైడ్రా కమిషనర్ తీరు అసంతృప్తికమరని చెప్పారు. ఎఫ్‌టీఎల్ నిర్ధారించకుండా అక్రమాలు అని ఎలా తేలుస్తారన్నారు. సబ్‌రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్ చేస్తేనే సామాన్యులు ఇండ్లు నిర్మిస్తున్నారు. స్థానిక సంస్థ అనుమతి ఇస్తేనే ఇండ్లు నిర్మించుకుంటున్నారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపంతో సామాన్యులు నష్టపోవాల్సి వస్తున్నది. ఒక్కరోజులో హైదరాబాద్‌ను మార్చాలనుకోవడం సరికాదన్నారు.

ప్రభుత్వ జీవో ప్రకారం హైడ్రాకు ఎన్నో విధులు ఉన్నాయని, మిగతావి పట్టించుకోకుండా కూల్చివేతలపైనే దృష్టిపెట్టారని పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యపైనా హైడ్రాకు బాధ్యత ఉందన్నారు. ట్రాఫిక్ గురించి ఏమాత్రం పట్టించుకోవట్లేదన్నారు. మాదాపూర్‌లో ప్రయాణం ఎంత సమయం పడుతుందో తెలుసు కాదా అని ప్రశ్నించారు. నిబంధనలు పాటించకుంటే హైడ్రా ఏర్పాటు జీవోపై స్టే ఇవ్వాల్సి వస్తుందన్నారు. అమీన్‌పూర్ కూల్చివేతలపై విచారణ 15కు వాయిదా వేశారు. అప్పటివరకు యథాతథస్థితి కొనసాగించాలని హైడ్రా, అమీన్‌పూర్ తహిసీల్దార్‌కు ఆదేశించారు. కౌంటర్లు దాఖలు చేయాలన్నారు.




# పదేండ్లలో 1,500 చెరువులు కబ్జా

- టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్

బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో

గత పదేళ్లలో బిఆర్ఎస్ హయాంలో 1,500 చెరువులు కబ్జాకు గురయ్యాయని, ఇందులో ఎక్కువ శాతం బిఆర్ఎస్ నేతలే ఆక్రమించుకున్నారని టిపిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఈ విషయంలో బిఆర్ఎస్ నాయకులు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా వారి వైఖరి ఉందని ఆయన మండిపడ్డారు. అరగంట వాన పడితే హైదరాబాద్ పరిస్థితి దారుణంగా అవుతోందని మహేశ్‌కుమార్ తెలిపారు. వరదల నివారణకే మూసీ ప్రక్షాళన చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. గట్టిగా వర్షం పడితే హైదరాబాద్ ఎక్కడిక్కడ స్తంభిస్తుందన్నారు. హైదరాబాద్ భవిష్యత్ కోసమే తాము ముందుకెళ్తున్నామన్నారు. సోమవారం గాంధీభవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వయనాడ్ పరిస్థితి హైదరాబాద్‌కు రావొద్దన్నారు. వరదలు వస్తే హైదరాబాద్ పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. గ్లోబల్ వార్మింగ్ గురించి బిఆర్ఎస్ నేతలకు ఆలోచన లేదని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. మూసీ ప్రక్షాళన బిఆర్ఎస్ మేనిఫెస్టోలో లేదా? ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తులను కబ్జా చేయాలని చూస్తే హైడ్రా ఉందన్నారు. మూసీలో ఇప్పటివరకు పేదల గుడిసెలు ఒక్కటి కూడా కూల్చలేదని ఆయన పేర్కొన్నారు. అన్ని పార్టీల ఎన్నికల అజెండాలో మూసీ ప్రక్షాళ ఉందని, మూసీ పరివాహకంలో ఇప్పటివరకు ఒక్క పేదవాడి ఇల్లు కూడా కూల్చలేదని ఆయన తెలిపారు.

హైడ్రాను ఒక యజ్ఞంలా ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. ఆక్రమణలను తొలగిస్తే తప్ప హైదరాబాద్‌కు సేఫ్టీ లేదని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ప్రతి పేదవాడిని అన్ని రకాలుగా ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళుతుందని, పేదోడు కష్టాల్లో ఉంటే వారికి అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ అని ఆయన అన్నారు. తాము దీర్ఘకాలిక ఆలోచనలతో ముందుకెళున్నామని ఆయన తెలిపారు. ప్రభుత్వ చర్యలకు 90 శాతం మంది సపోర్ట్ ఉందన్నారు. హైదరాబాద్‌కు పూర్వవైభవం తీసుకొస్తామని మహేశ్ కుమార్ పేర్కొన్నారు. బిఆర్ఎస్ నాయకుల ఫాంహౌస్‌ల అభివృద్ధి చెందితే హైదరాబాద్ అభివృద్ధి చెందినట్టేనానని ఆయన ప్రశ్నించారు.కెటిఆర్ సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. బిఆర్ఎస్ నేతల అరాచక పాలన అందరికీ తెలుసని మహేశ్ కుమార్ తెలిపారు. సోషల్ మీడియాలో బిఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. మూసీ కూల్చివేతల విషయంలో విపక్షాలు కావాలనే రాద్ధాంతం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు గురించి ఎంపి అర్వింద్ మాట్లాడాలని టిపిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు.

# ఆసక్తికరంగా మారిన భారత్ బంగ్లా టెస్టు

- దూకుడుగా బ్యాటింగ్ చేసిన భారత్
- 285-9 వద్ద డిక్లేర్
- మొదటి ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్ 233 పరుగులకు ఆలౌటైంది.

**బలగం టీవీ, కాన్పూర్**

డ్రా అవుతుందనుకున్న కాన్పూర్ టెస్టు ఆసక్తికరంగా మారింది . రెండు రోజులు ఆట సాగకపోవడంతో ఫలితం కోసం టీమిండియా గట్టిగా ప్రయత్నిస్తోంది. తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్‌ను 233 పరుగులకే ఆలౌట్ చేసిన రోహిత్ సేన ఆ తర్వాత సుడిగాలి ఇన్నింగ్స్ ఆడింది. ఓపెనర్ యశస్వీ జైస్వాల్(72), కేఎల్ రాహుల్(68)లు విధ్వంసక హాఫ్ సెంచరీలో పర్యాటక బౌలర్లను హడలెత్తించారు. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో అశ్విన్(2/14) ధాటికి బంగ్లా రెండు వికెట్లు కోల్పోయి ఎదురీదుతోంది. ఐదో రోజు తొలి సెషన్‌లో భారత పేసర్లు చెలరేగితే భారత్ విజయం ఖాయం.

సోమవారం ఆట ముగిసేసరికి బంగ్లా రెండో ఇన్నింగ్స్‌లో ఇన్నింగ్స్‌లో 26/2 స్కోరుతో ఉంది. క్రీజులో మొమినుల్ హక్ (0), షద్మన్ ఇస్లామ్ (7) ఉన్నారు. టీమ్‌ఇండియా బౌలర్లలో అశ్విన్ 2 వికెట్లు పడగొట్టాడు. ప్రస్తుతం బంగ్లా 26 పరుగుల వెనుకంజలో ఉంది.



అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌ను భారత్ దూకుడుగా ప్రారంభించింది. ఓపెనర్లు రోహిత్ శర్మ (23), యశస్వీ జైస్వాల్ (72) ధనాధన్ ఇన్నింగ్స్‌తో స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. శుభ్‌మన్ గిల్ (39, 36 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), విరాట్ కోహ్లీ (47, 35 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), కేఎల్ రాహుల్ (68, 43 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) ధనాధన్ ఇన్నింగ్స్‌లతో అలరించారు. రిషభ్ పంత్ (9) కాస్త నిరాశపర్చాడు. బంగ్లా బౌలర్లలో మెహిదీ హసన్ మిరాజ్, షకిబ్ అల్ హసన్ చెరో నాలుగు వికెట్లతో సత్తాచాటారు.

భారత్ టెస్టుల్లో పలు అదుదైన రికార్డులు ఖాతాలో వేసుకుంది. టీమ్‌ఇండియా బ్యాటర్ల దెబ్బకు భారత్ ఐదు ప్రపంచ రికార్డులు నెలకొల్పింది. ఈ ఇన్నింగ్స్‌లో టెస్టు క్రికెట్‌లో అత్యంత వేగంగా 50, 100, 150, 200, 250 పరుగులు చేసిన జట్టుగా రికార్డుల్లోకెక్కింది.

అంతకుముందు నాలుగో రోజు 107/3తో తొలి ఇన్నింగ్స్‌ను ఆరంభించిన బంగ్లాదేశ్ 233 పరుగులకు ఆలౌటైంది. మోమినుల్ హక్ (107) సెంచరీతో ఆకట్టుకోగా, నజ్ముల్ హెుస్సేన్ శాంటో (31), మెహిదీ హసన్ మిరాజ్ (20) పరుగులు చేశాడు. భారత బౌలర్లలో బుమ్రా 3, సిరాజ్, అశ్విన్, ఆకాశ్ దీప్ రెండేసి వికెట్లు పడగొట్టారు. జడేజాకు ఒక వికెట్ దక్కింది.

## టెస్టుల్లో జడేజాకు 300 వికెట్లు

**బలగం టీవీ, కాన్పూర్**

టీమిండియా లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్, ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా టెస్టుల్లో 300వ వికెట్ తీసిన ఘనతను అందుకున్నాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్టులో అతను ఓ వికెట్ తీసి ఆ మైలురాయి చేరుకున్నాడు. బంగ్లా ఫస్ట్ ఇన్నింగ్స్‌లో బ్యాటర్ ఖదీల్ అహ్మద్‌ను ఔట్ చేసి ఆ రికార్డును అందుకున్నాడు. టెస్టుల్లో 300 వికెట్లతో పాటు మూడు వేల పరుగులు చేసిన క్రికెటర్‌గా కూడా రికార్డు క్రియేట్ చేశాడు. అత్యంత వేగంగా ఆ ఘనతను అందుకున్న రెండవ క్రికెటర్‌గా నిలిచాడు. టెస్టుల్లో 300వ వికెట్ తీసిన ఏడవ భారత బౌలర్‌గా జడేజా రికార్డు నెలకొల్పాడు.



# ఆస్ట్రేలియాదే సిరీస్

- ఇంగ్లండ్‌పై ఆస్ట్రేలియా డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో 49 పరుగుల తేడాతో విజయం

**బలగం టీవీ, బ్రిస్టల్**

బ్రిస్టల్ వేదికగా జరిగిన ఆఖరి వన్డేలో ఇంగ్లండ్‌పై ఆస్ట్రేలియా డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో 49 పరుగుల తేడాతో విజయం సాధించింది. దాంతో అయిదు వన్డేల సిరీస్‌ను 3-2తో కైవసం చేసుకుంది. తొలి రెండు మ్యాచ్‌లను ఆసీస్ గెలవగా, తర్వాతి రెండు వన్డేల్లో ఇంగ్లండ్ నెగ్గిన సంగతి తెలిసిందే.

టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 49.2 ఓవర్లలో 309 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ బెన్ డకెట్ (107, 91 బంతుల్లో, 13 ఫోర్లు, 2 సిక్సర్లు) శతకంతో చెలరేగాడు. కెప్టెన్ హ్యారీ బ్రూక్ (72, 52 బంతుల్లో, 3 ఫోర్లు, 7 సిక్సర్లు) ఫామ్ కొనసాగిస్తూ మరోసారి సత్తాచాటాడు. సాల్ట్ (45, 27 బంతుల్లో, 5 ఫోర్లు, 3 సిక్సర్లు), ఆదిల్ రషీద్ (36, 35 బంతుల్లో, 4 ఫోర్లు) పరుగులు చేశారు. ఆసీస్ బౌలర్లలో ట్రావిస్ హెడ్ నాలుగు, జంపా, మాక్స్‌వెల్, హార్డీ తలో రెండు వికెట్లు తీశారు.




అనంతరం ఛేదనకు దిగిన ఆస్ట్రేలియా 20.4 ఓవర్లలో రెండు వికెట్లకు 165 పరుగులు చేసింది. అయితే ఈ దశలో వర్షం కురవడంతో మ్యాచ్‌ను కొనసాగించే పరిస్థితి వీలు కాలేదు. మరోవైపు ఆ సమయానికి డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో ఆస్ట్రేలియా 49 పరుగుల ముందంజలో ఉంది. దాంతో ఆసీస్‌ను విజేతగా నిర్ణయించారు. ఛేదనను ఆస్ట్రేలియా దూకుడుగా ఆరంభించింది. మాథ్యూ షార్ట్ (58, 30 బంతుల్లో, 7 ఫోర్లు, 4 సిక్సర్లు) 27 బంతుల్లోనే అర్ధశతకం సాధించాడు. ట్రావిస్ హెడ్ (31, 26 బంతుల్లో, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) ఫర్వాలేదనిపించడంతో పవర్‌ప్లేలో ఆసీస్ 103 పరుగులు చేసింది. అయితే ఈ ఓపెనర్లను ఇంగ్లండ్ బౌలర్లు పెవిలియన్‌కు పంపించిన తర్వాత ఆస్ట్రేలియా స్కోరుబోర్డు నెమ్మదించింది. స్టీవ్ స్మిత్ (36 నాటౌట్, 48 బంతుల్లో, 4 ఫోర్లు, 1 సిక్సర్), జోస్ ఇంగ్లిష్ (28 నాటౌట్, 20 బంతుల్లో, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడారు.

## టీ20 సిరీస్‌కు బంగ్లా జట్టు ప్రకటన

భారత బంగ్లాదేశ్ మధ్య అక్టోబర్ 6 నుంచి టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. ఈనేపథ్యంలో సోమవారం బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఆ దేశ స్క్వాడ్‌ను ప్రకటించింది. టెస్టులు, వన్డేలకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న నజ్ముల్ హుసేన్ శాంటో ఈ ఫార్మాట్‌లోనూ జట్టును నడిపించనున్నాడు.ఇక విధ్వంసక ఆల్‌రౌండర్ మెహిదీ హసన్ మిరాజ్, టీ20 వరల్డ్ కప్‌లో అద్భుతంగా రాణించిన యువకెరటం తౌహిద్ హృదయ్, పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్‌లను సెలెక్టర్లు ఎంపిక చేశారు. సీనియర్ ఆటగాడు మహ్మదుల్లా సైతం స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్నాడు.

బంగ్లాదేశ్ స్క్వాడ్ : నజ్ముల్ హుసేన్ శాంటో(కెప్టెన్), తంజిద్ హసన్ తమీమ్, పర్వేజ్ హెుసేన్ ఎమెున్, తౌహిద్ హృదయ్, మహ్మదుల్లా, లిట్టన్ దాస్, జకీర్ అలీ, మెహిదీ హసన్ మిరాజ్, షేక్ మహెదీ హసన్, రిషద్ హెుసేన్, ముస్తాఫిజుర్ రెహ్మాన్, తస్కిన్ అహ్మద్, షోరిఫుల్ ఇస్లాం, తంజిమ్ హసన్ షకీబ్, రకిబుల్ హసన్.

# శ్రీలంక క్లీన్‌స్వీప్ ...




**బలగం టీవీ,గాలె**

స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన రెండు టెస్టు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను శ్రీలంక 2-0తో క్లీన్‌స్వీప్ చేసింది. గాలె వేదికగా జరిగిన రెండో టెస్టులో కివీస్‌పై శ్రీలంక ఇన్నింగ్స్ 154 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. రెండో ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ బ్యాటర్లు కాస్త మెరుగైన ప్రదర్శన చేసినప్పటికీ భారీ ఓటమిని న్యూజిలాండ్ తప్పించుకోలేకపోయింది. ఇన్నింగ్స్, 154 పరుగుల తేడాతో న్యూజిలాండ్ ఓటమి చవి చూసింది. దీంతో రెండు టెస్టుల సిరీస్‌ను శ్రీలంక సునాయాసంగా కైవసం చేసుకుంది. 15 ఏండ్ల తర్వాత న్యూజిలాండ్‌పై టెస్టు సిరీస్‌ను శ్రీలంక గెలుచుకోవడం విశేషం.

తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక 602/5 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ కేవలం 88 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో లంకకు 514 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. ఫాలో ఆన్ ఆడిన న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్‌లో కాస్త మెరుగైన ప్రదర్శన చేసింది. గ్లెన్ ఫిలిప్స్ (78), మిచెల్ శాంట్నర్ (67), టామ్ బ్లండెల్ (60), డ్వేన్ కాన్వే (61) అర్ధశతకాలు సాధించారు. వీరి పోరాటంతో న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 360 పరుగులకు ఆలౌటైంది. మొదటి ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్లు పడగొట్టిన లంక బౌలర్ ప్రభాత్ జయసూర్య, రెండో ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లు తీశాడు.ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో 182 పరుగులు చేసిన కమిందు మెండిస్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు రాగా సిరీస్‌లో 18 వికెట్లు పడగొట్టిన జయసూర్యకు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' దక్కింది. ఈ విజయంతో వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) పాయింట్ల పట్టికలో లంక మూడో స్థానం (55.56 శాతం) లోకి దూసుకొచ్చింది. ఈ జాబితాలో భారత్ (71.67), ఆస్ట్రేలియా (62.5) తొలి రెండు స్థానాల్లో కొనసాగుతున్నాయి.

## దక్షిణాఫ్రికాకు షాక్.. ఐర్లాండ్ సంచలన విజయం



**బలగం టీవీ, అబుదాబి**

దక్షిణాఫ్రికాకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవల అఫ్గానిస్థాన్ చేతిలో వన్డే సిరీస్‌ను కోల్పోయిన సౌతాఫ్రికా.. తాజాగా టీ20ల్లో ఐర్లాండ్ చేతిలో తొలి పరాజయాన్ని చవిచూసింది. ఐర్లాండ్ టీ20ల్లో దక్షిణాఫ్రికాపై మొదటిసారి గెలిచింది. అబుదాబి వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో 10 పరుగుల తేడాతో నెగ్గింది. ఈ రెండు టీ20ల సిరీస్‌ను ఇరు జట్లు 1-1తో పంచుకున్నాయి.

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లకు 195 పరుగులు చేసింది. టీ20ల్లో సౌతాఫ్రికాపై ఐర్లాండ్‌కు ఇదే అత్యధిక స్కోరు. ఓపెనర్ రాస్ అడైర్ శతకంతో చెలరేగాడు. 58 బంతుల్లో 100 పరుగులు చేశాడు. 5 ఫోర్లు, 9 సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. మరో ఓపెనర్, కెప్టెన్ స్టిర్లింగ్ (52, 31 బంతుల్లో, 7 ఫోర్లు, 1 సిక్సర్) అర్ధశతకంతో సత్తాచాటాడు. దక్షిణాఫ్రికా బౌలర్లలో ముల్డర్ రెండు వికెట్లు, ఎంగిడి, విలియమ్స్, పాట్రిక్ తలో వికెట్ తీశారు. అనంతరం ఛేదనలో సౌతాఫ్రికా 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 185 పరుగులకే పరిమితమైంది. టాప్ ఆర్డర్ బ్యాటర్లు మినహా ఎవరూ రెండంకెల స్కోరును అందుకోలేదు. రీజా హెండ్రిక్స్ (51, 32 బంతుల్లో, 6 ఫోర్లు, 1 సిక్సర్), మాథ్యూ బ్రీట్జ్కి (51, 41 బంతుల్లో, 3 ఫోర్లు, 2 సిక్సర్లు) అర్ధశతకాలతో, ర్యాన్ రికెల్టన్ (36, 22 బంతుల్లో, 1 ఫోర్, 4 సిక్సర్లు) పరుగులతో పోరాడారు. మార్క్ అడైర్ నాలుగు వికెట్లతో చెలరేగాడు.గ్రహమ్ మూడు వికెట్లు సాధించాడు. అబుదాబి వేదికగానే బుధవారం నుంచి ఐర్లాండ్-దక్షిణాఫ్రికా మూడు వన్డేల సిరీస్ జరగనుంది.

## 27 వేల పరుగులు పూర్తి చేసుకున్న కోహ్లీ

**బలగం టీవీ, అబుదాబి**

టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లో మరో అరుదైన మైలురాయి అందుకున్నాడు. బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో విరాట్ 27 వేల అంతర్జాతీయ పరుగులు పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలో ఇంటర్నేషనల్ క్రికెట్‌లో ఈ ఘతన సాధించిన నాలుగో బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు. అయితే అత్యంత వేగవంతంగా ఈ మైలురాయి అందుకుంది మాత్రం విరాట్ కోహ్లీనే. విరాట్ 594 ఇన్నింగ్స్‌ల్లో 27 వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలో దిగ్గజం సచిన్ టెండూల్కర్ (623 ఇన్నింగ్స్?) రికార్డును బ్రేక్ చేశాడు.